# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

ఆదివారం । 14 । ఏప్రిల్ । 2024 పేజీలు: 4


## ధాన్యం కొనుగోలులో అలసత్వం వహించరాదు

జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు



2

## అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండండి

చిట్యాల ఎస్ఐ సైదా బాబు




చిట్యాల ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి): చిట్యాల మండల పరిసర ప్రాంతాలలోగత కొద్ది రోజులుగా మన మండలం చుట్టు ప్రక్కల భువనగిరి వైపు రాత్రి వేళలో దొంగతనాలు ఎక్కువ గా జరుగుతున్నాయని.. ఈ దొంగలు ఆరుబయట నిద్రిస్తున్న మహిళల మెడలో నుండి ఆభరణాలు దొంగిలించుకెళ్తున్నారు కావున ప్రజలు అందరూ జాగ్రత్త ఉండాలని ప్రజలు తమ విలువైన బంగారు ఆభరణాలు, డబ్బులను జాగ్రత్త ఉంచుకోవాలని , తాళం వేసిన ఇళ్ళలో దొంగలు పడటానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి, తాళాలు వేసి ఎటు అయినా వెళ్తే తాళం వేసినట్టు కనపడకుండా కర్టన్లు వేసుకోవాలని ఇంట్లో ఒక లైట్ వెలిగేలా చూసుకోవాలని, ఇంట్లో ఎవరు లేని సమయంలో మీ విలువైన వస్తువులను(బంగారం, డబ్బులు) ఎట్టి పరిస్థితుల్లోనూ బీరువా లో పెట్టకూడదని, పొలం పనులకు ఒంటరిగా వెళ్ళే మహిళలు మెడలో బంగారం ధరించకూడదని , వయసు పైబడిన వారు చిట్యాల(హైవే )కు వస్తున్నా కూడా మెడలో బంగారం ధరించరాదని తగిన జాగ్రత్తలు సూచనలు పాటించకుండా, అజాగ్రత్తగా మీ వస్తువులు కోల్పోవడానికి మీరే కారకులు ఐతే నాచే కౌన్సెలింగ్ కౌన్సిలింగ్ ఇవ్వబడుతుందని మీ గ్రామాల్లో ఎవరైన అనుమానితులు కనపడిన ఎడల 100 కు కానీ 8712670187 కు కానీ ఫోన్ చేసి తెలపాలని చిట్యాల ఎస్ఐ సైదా బాబు తెలియజేశారు.

# దాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాల సమర్థ నిర్వహనకు తాసిల్దారులు, డిప్యూటీ తాసిల్దారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనకి చేయాలి

కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఉండాలి

దాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలి

యాసంగి ధాన్యం కొనుగోలు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

యాసంగి దాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన ఆదేశాలు జారీ



నల్లగొండ ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి): 2023- 24 యాసంగి ధాన్యం కొనుగోలుకు గాను ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను తహసిల్దారులు, డిప్యూటీ తాసిల్దారులు వారి పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కనీస సౌకర్యాలను పరిశీలించాలని, ముఖ్యంగా తాగునీరు, నీడ, విద్యుత్, తూకం కొలిచే యంత్రాలు, తూర్పారబట్టే యంత్రాలు ఉన్నది లేనిది చూడాలని, అలాగే టార్పాలిన్లు, ఇతర సౌకర్యాలు ఉన్నాయో లేదో పరిశీలించాలని ..మిగతా 2లో

## కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారు

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి గుంత కండ్ల జగదీష్ రెడ్డి. సమావేశానికి హాజరైన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



ఆలేరు, ఏప్రిల్ 13, (ప్రజాజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారని, ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలు అసంతృప్తి చెందుతున్నారని కరెంటు, నీళ్లు, సంక్షేమ పథకాలు మాయమైనావని మాజి మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు క్యామ మల్లేశంలు ..మిగతా 2లో

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**

జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన ఆదేశించారు. యాసంగి ధాన్యం కొనుగోలు విషయమై ఆమె పౌరసరఫరాల అధికారులు జిల్లా, మండల స్థాయి అధికారుల కు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. తహశీల్దారులు, డి టి లు ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్ల నిర్వహణ చేస్తున్నది లేనిది, సరిపోయినంత మంది హమాలీలు ఉన్నది లేనిది చూడాలని, అలాగే ధాన్యం రవాణా చేసేందుకు అందుబాటులో ఉన్న వాహనాలు, సీరియల్ ప్రకారంగా ధాన్యం కొంటున్నది లేనిది చూడాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితులలో ధాన్యం కొనుగోలును సీరియల్ ఆర్డర్లో కొనాలని కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సూచించారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల ద్వారానే ధాన్యం కొనేలా చూడాలని, ఎట్టి పరిస్థితులలో మధ్యదలారీల వద్ద దాన్యాన్ని కొనకూడదన్నారు. తూకం విషయంలో ఎట్టి పరిస్థితులలో తేడా ఉండకూడదన్నారు. తహసిల్దార్లు ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు వారి పరిధిలో ఉన్న రైస్ మిల్లులను సైతం తనిఖీ చేసి అక్కడ ధాన్యం దించుకునేందుకు, అలాగే ధాన్యం రవాణాకు వాహనాలు, హమాలీలు, ఇతర సౌకర్యాలను అన్నిటిని పరిశీలించాలన్నారు. ఆర్డీవోలు కూడా వారి పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా చేసి ధాన్యం సేకరణ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర ప్రకారమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ఈ విషయంలో రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్- ఏ ధాన్యానికి 2203/-రూపాయలు, సాధారణ రకానికి 2183/- రూపాయిలు కనీస మద్దతు ధర ఇస్తున్న విషయాన్ని రైతులకు తెలియజేసి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తెచ్చేలా చూడాలని చెప్పారు. రైతులు ధాన్యాన్ని శుభ్రం చేసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చి కనీస మద్దతు ధర పొందేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలులో భాగంగా నల్గొండ జిల్లాలో 370 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని లక్ష్యంగా, గతనెల 28 నుండి ఇప్పటి వరకు జిల్లాలో 370 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, ఐకెపి ద్వారా 175, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా 180, ఎఫ్. పి వి ల ద్వారా 15 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 5 లక్షల మెట్రిక్ టన్నుల వరి దాన్యం కొనుగోలు అంచనా వేయగా,శనివారం వరకు 171 కోట్ల రూపాయల విలువ చేసే 77,783 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, పదివేల



780 మంది రైతులకు 12 కోట్ల 66 లక్షల రూపాయలను వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు, ధాన్యాన్ని తూర్పారబట్టే యంత్రాలు, ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా కోటి రెండు లక్షల గన్ని బ్యాగులు అందుబాటులో ఉండగా, 34 లక్షల గాన్ని బ్యాగులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు పంపించడం జరిగిందని వెల్లడించారు. ధాన్యం కొనుగోలు సక్రమ నిర్వహణకు క్షేత్ర స్థాయిలో అధికారులు ధాన్యం కొనుగోలు చేసిన మిల్లుల వద్ద అన్ని సౌకర్యాలు ఉన్నది లేని పరిశీలించాలని. ఏ- 2 రిజిస్టర్ లో నమోదు చేస్తున్నారో లేదో పరిశీలించాలని, అలాగే మిల్ పాయింట్ల వద్ద ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే సంబంధిత వ్యవసాయ అధికారి, తహసీల్దారులు తక్షణమే అక్కడికి వెళ్లి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు సందర్భంగా జిల్లా యంత్రాంగం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కంట్రోల్ రూమ్ లో 24 గంటలు పని చేసే విధంగా 9963407064 నంబర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, దాన్యం కొనుగోలు విషయంలో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ లోని ఈ నంబర్ కు ఫోన్ చేసేలా ఇలా యంత్రాంగం చర్యలు తీసుకున్నదని వెల్లడించారు.

# కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారు

**మొదటి పేజీ తరువాయి...**

మండిపడ్డారు. శనివారం ఆలేరు పట్టణంలోని ప్రకాష్ గార్డెన్ లో భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఆలేరు నియోజకవర్గస్థాయి ఎన్నికల సన్నాహక మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశం నకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రైతులు మళ్ళీ ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి ఏర్పడిందని కరెంటు ఎప్పుడూ వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలవడం లేదని అన్నారు.

కాంగ్రెస్ వచ్చి 120 రోజులు అవుతున్న ఇంత వరకు ఒక్క పథకం పెట్టలేదని, ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ అని కొత్త డ్రామా చేస్తున్నారనీ, కేంద్రం, కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాలు కలిసే నాటకాలు ఆడుతున్నారని, 100 రోజుల పాలనలో ఇప్పటికే 250 మంది రైతులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల, రైతుల బాధలు పట్టించుకోని మంత్రులు సెల్ఫీలు తీసుకుంటూ ఆనంద పడుతున్నారు.

పదేండ్ల కెసిఆర్ ఇచ్చిన ధైర్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజులలో రైతులను గోస పెడుతుందని, కరెంటు లేక రైతుల పంటలు ఎండిపోతే ఎకరానికి 25 వేల పంట నష్ట పరిహారం ఇవ్వకపోగా, రైతులు పండించిన ధాన్యం క్వింటాలకు ఐదు వందల బోనస్ ఇవ్వడం లేదని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీలో ఎవరూ లేరని కెసిఆర్ ఒంటరి పోతాడని వ్యాఖ్యలు చేస్తున్నారని, కానీ కెసిఆర్ వెంట యాభై లక్షల సైన్యం ఉంది అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో దొంగతనాలు ఎక్కువ అయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజలకు, మహిళలకు భద్రత లేకుండా పోయిందని, దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వలేని కరెంటు, నీరు, రైతులకు రుణమాఫీ ఇచ్చింది కేసీఆర్ మాత్రమే కొనియాడారు. ఆరుకాలం కష్టపడి రైతు సాగుచేసిన పంటలు ఎండిపోతుంటే ఏం చేయలేక చేతులు ఎత్తేసారని, కెసిఆర్ ఉంటే తమకి గతి పట్టేది కాదని ఆవేదన చెందుతున్నారని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. వచ్చిన నాలుగు నెలల్లో పెళ్లిళ్లకు తులం బంగారం లేదు, పెన్షన్ లేదు, రైతు బంధు లేదు, రైతు రుణమాఫీ లేదని నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, గ్యాస్ ధర ను తగ్గిస్తా అన్నారు. చేనేత కళాకారులను ఆదుకుంటామని నమ్మించి



మోసం చేశారని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు పేద ప్రజలను మర్చిపోయారు అన్నారు. ప్రజలు ఇప్పటికైనా కళ్లు తెరిచి వాస్తవాలను తెలుసుకోవాలని మళ్లీ కెసిఆర్ పాలన రావాలనుకుంటే ముందు పార్లమెంటు ఎన్నికలలో భాగంగా నల్గొండలో రెండు ఎంపీ సీట్లు టిఆర్ఎస్ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

అనంతరం క్యామ మల్లేశం మాట్లాడుతూ యాదాద్రి టెంపుల్ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిండి అది ఒక్క కెసిఆర్ వల్లే సాధ్యం అయింది. 50 శాతం ఉన్న బడుగు బలహీన వర్గాలకు ఇవ్వలేదు. కాగ్రెస్ పార్టీ కార్యకర్తల మట్టి కొట్టి పబ్బం గడువుతుండు. చిన్న స్థాయి నుండి కార్యకర్తగా ఎదిగిన పెద్దల ఆశీస్సులతో ముందుకు వచ్చా మీ కష్ట సుఖాల్లో మీకు తోడూ ఉండి మీ సేవకుడిగా వస్తా దీవించండి అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు సుధాగాని హరి శంకర్ గౌడ్, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, జల్లి నరసింహులు, మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్, పిఏసిఎస్ చైర్మన్లు ఇమ్మడి రామ్ రెడ్డి,మొగులగాని మల్లేష్, వైస్ చైర్మన్ చింతకింది మురారి, మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, యూత్ అధ్యక్షులు ఐలి కృష్ణ, పూల శ్రవణ్, దయ్యాల సంపత్, మామిడాల భానుచందర్, జింకల భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో అలసత్వం వహించరాదు

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు**

సూర్యాపేట రూరల్ ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి): సూర్యాపేట మండలం ఇమాంపేట, గ్రామం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు మాట్లాడుతూ 24 గంటలు దాన్యం కొనుగోలు పై మానిటరింగ్ కొనసాగుతుంది ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటరావు హెచ్చరించారు. సంబంధిత అధికారులతో కలిసి మండల పరిధిలో పలు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వసతులపై ఆరా తీసి, ధాన్యం కొనుగోళ్ళ పై అక్కడి రైతులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 295 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ చేస్తున్నామని సమస్యలు లేకుండా ధాన్యం అమ్మకాలు సాఫీగా జరిగేందుకు, మద్దతు ధర కల్పించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టామని వివరించారు. ధాన్యం అమ్మకాలపై ఎక్కడైనా సమస్య వస్తే నివారించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశామని సమస్యలు తలెత్తితే రైతులు, నిర్వాహకులు సదరు నంబర్ ని సంప్రదించి పరిష్కారాలు పొందవచ్చని సూచించారు. రైతులను ఇబ్బంది పెట్టినా, మద్దతు ధరకు కొనుగోలు చేయకపోయినా తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించారు. సీజన్ ముగిసే వరకు ఎలాంటి సమస్యలు రాకుండా 24 గంటలు సెక్టర్ అధికారుల పర్యవేక్షణ ఏర్పాటు చేశామని ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా కేంద్రాల నిర్వాహకులు బాధ్యతాయుతంగా రైతులకు సేవలు అందించాలని మార్కెట్ యార్డ్ లో కి రైతులు తరలిస్తున్న ధాన్యం కూడా మిల్లర్లు, ఖరీదుదారులు మద్దతు ధర కల్పిస్తున్నారని ఎవరైనా మద్దతు ధర కల్పించకపోతే చర్యలు తీసుకుంటామని చెప్పారు. చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని నాణ్యమైన తేమశాతం తక్కువగా ఉండే ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తరలించాలని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకోవచ్చని రైతులకు కావలసిన అన్ని సౌలతులు కల్పిస్తున్నామన్నారు. అకాల వర్షాలు వస్తున్న నేపథ్యంలో రైతులకు అందుబాటులో టార్పలిన్స్ కూడా ఏర్పాటు చేశామని ఎప్పటికప్పుడు ప్రతిరోజు ధాన్యం కొనుగోలుపై మానిటరింగ్ చేస్తూ రైతులకు ఇబ్బంది కలగకుండా చేస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ బిఎస్. లతా, డిఎస్ఓ మోహన్ బాబు, తాసిల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి మార్కెటింగ్ డిఎం శర్మ తదితరులు ఉన్నారు.



# పాపయ్య ఆశ సాధనకు పాటుపడాలి

### సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి



హుజూర్ నగర్ ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి): డైరెక్టర్ పాపయ్య ఆశయ సాధనకు పాటుపడాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 14 వార్డు లో పిఎసిఎస్ డైరెక్టర్ ఇందిరాల పాపయ్య మూడవ వర్ధంతి సందర్భంగా పట్టణ సిపిఎం పార్టీ నాలుగోవ శాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాపయ్య తన జీవితకాలంలో రైతాంగానికి సంబంధించిన పలు సమస్యలపై పోరాటం చేశారనీ,వార్డులో పార్టీ బలోపేతానికి అనేక రకాలుగా కృషి చేశారు. రైతుగా కాకుండా సింగిల్ విండో డైరెక్టర్ గా తాను రైతుల సమస్యలపై అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. వారి మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం ,మేళ్లచెరువు మండల పార్టీ కార్యదర్శి వట్టపు సైదులు,14 వార్డ్ కౌన్సిలర్ త్రివేణి వెంకటేష్,సింగిల్ విండో డైరెక్టర్ ఇందిరాల పాపయ్యలక్ష్మి,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శీను, హుజూర్నగర్ మండల కార్యదర్శి పోసబోయిన హుస్సేన్, సిపిఎం పార్టీ టౌన్ కమిటీ సభ్యులు రేపాకుల మురళీ,నాలుగవ శాఖ కార్యదర్శి రేపాకుల వీరాస్వామి, లింగమ్మ, వెంకన్న,నరసింహ రావు, ఆదిలక్ష్మి, శ్రీనివాస్, శివ, పాశం వెంకట్ నారాయణా, శీలం వెంకన్న, వెలిశెట్టి వీరాస్వామి,

# శ్రీ శ్రీ గంగాదేవమ్మ తల్లి విగ్రహ ఊరేగింపు



నాగారం ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి: యాదవుల కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ శ్రీ శ్రీ గంగాదేవమ్మ విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా నాగారం మండలం నాగారం బంగ్లా గ్రామంలో శ్రీకృష్ణ యాదవ్ కుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ గంగాదేవమ్మ యాదవ్ సంగం వారు నూతన దేవాలయం నిర్మించి శనివా రం అర్చకులు కాశీ లక్ష్మ ణ శర్మ, వేణు శాస్త్రి, దుర్గాప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, అంకురార్పణ, పుణ్యా వచనం, రక్షాబంధనం, పృద్వీ కరణ , కార్యక్రమాలతో పాటు శ్రీ గంగాదేవమ్మ దేవతను గ్రామంలోని పురవీధుల గుండా అంగరంగ వైభవంగా మంగళ హారతులతో, డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపు కార్య క్రమం చేపట్టారు. భక్తులు, గ్రామస్తులు కొబ్బరికాయలు, జలబిందేలతో మొక్కులు చెల్లించుకున్నరు. ఈ కార్యక్రమంలో గ్రామాల్లోని యాదవ సంఘ కులస్తులంతా పాల్గొన్నారు.



# విద్యుత్ ఘాతంతో పాడి గేదే మృతి



తిరుమలగిరి(సాగర్),ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి)ః విద్యుత్ ఘాతంతో పాడి మృతి చెందిన సంఘటన శనివారం తిరుమలగిరి(సాగర్) మండలంలోని నేతాపురం గ్రామం లో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కు చెందిన బాసిరెడ్డి రాంరెడ్డి చెందిన పెంపుడు పాడి గేదెను పెంచుకుంటూ పాల ద్వారా వచ్చిన ఆదాయంతో తన కుటుంబాన్ని జీవనం సాగిస్తున్నారు.రోజువారి లాగే కూడా గేదెలను మేతకు వెళ్లిన గేదే సాయంత్రం ఐదు గంటల సమయంలో విపరీతంగా వడగాల్పులు వీచడంతో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ సంబంధించిన ఎల్ట్ లైన్ పాడి గేదె పై పడడంతో అక్కడికక్కడే మృతి చెందింది . ఈపాడి గేదె విలువ సుమారు రూ 60 వేలు ఉంటుందని బాధితుడు బాసిరెడ్డి రాంరెడ్డి తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు

# నాటు సారా స్థావరాలపై- పోలీసుల దాడులు

### 5 లీటర్ల సారాయి స్వాధీనం

తుంగతుర్తి ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) : జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎక్సైజ్ మరియు సివిల్ పోలీసుల ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఏనేకుంట తండా, మానాపురం గ్రామాల్లో శనివారం సారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ మేరకు ఏనెకుంట తండాకు చెందిన బానోతు లింగమ్మ ఇంటిపై దాడి చేయగా లభించిన ఐదు లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నాటు సారా తయారుచేసిన, విక్రయించిన కేసులు నమోదు చేస్తామని తండావాసు లను హెచ్చరించారు. అంతేకాకుండా కేసులు నమోదైన వ్యక్తులు నాటు సారా తయారు చేస్తే ఆ వ్యక్తులపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని హెచ్చరించారు.ఈ దాడుల్లో తుంగతుర్తి ఎస్ఐ ఏడుకొండలు, ఎక్సైజ్ ఎస్ఐ గణేష్ తో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతిభ చూపిన శ్రీజివిఆర్ ఐఐటీ ఫౌండేషన్ విద్యార్థులు

### అభినందించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, చైర్మన్ భార్గవ్



మిర్యాలగూడ,ఏప్రిల్13,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని న్యూ శ్రీ జివిఆర్ ఐఐటి ఫౌండేషన్ కోచింగ్ సెంటర్ కు చెందిన విద్యార్థులు పలువురు టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ చూపి ఐఐటి, కార్పొరేట్ కళాశాలలకు ఎంపికయ్యారు.

హైదరాబాద్ లోని నారాయణ స్టార్ సూపర్ సిఓ స్కూల్లో నిర్వహించిన 6, 7, 8వ తరగతిలో మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్ ద్వారా జివిఆర్ ఐఐటి కోచింగ్ సెంటర్ కు పది మంది విద్యార్థులు ఎంపికయ్యారని నారాయణ ఏజిఎం సమీర్ తెలిపారు.విద్యార్థులు అక్షిత , కొండసాని రాస్య రెడ్డి , వట్టి కొండ దుర్గానాథ్ , తోట విజయ్ , తోటబాల మణికంఠ , బాల చైతన్య ,ఎం.అమరసాయి లోకేష్ ,కే జస్వంత్ ,గౌతమ్ , రానాక్ లు ఎంపికైనట్లు జి వి ఆర్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్, కరస్పాండెంట్ జి.వెంకట్రావు తెలిపారు. ప్రతి ఏటా తమ కోచింగ్ సెంటర్ నుంచి మెరిట్ తో విద్యార్థులను ఐఐటి కార్పొరేట్ పాఠశాలలకు పంపిస్తున్నామని వెంకటరావు తెలిపారు. తక్కువ ఫీజులు తీసుకుంటూ కార్పొరేట్ స్థాయి విద్యనందిస్తూ ప్రతిభావంతులైన విద్యార్థులను తయారు చేయటం తమ కోచింగ్ సెంటర్ ప్రత్యేకత ఆయన తెలిపారు. అత్యంత ప్రతిభ చూపి ఎంపికైన విద్యార్థులను శనివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఉమా, సాజిదా,వెంకటలక్ష్మి, అజ్మన్, నరేష్, శ్రీ చైతన్య, భాష్యం గుంటూరు, కేకేఆర్ గుడివాడ స్కూల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



చౌటుప్పల్ 13 (ప్రజాజ్యోతి): చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గల శ్రీ సీతా రామాంజనేయ స్వామి కల్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శనివారం హైదరాబాదులో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ దాచేపల్లి మనోహర్ గుప్త, సుగుగు శ్రీనివాస్ గౌడ్, రాసాల జంగయ్య యాదవ్, సురుగు మల్లేష్ గౌడ్, బొమ్మ మైసయ్య, జక్క యది రెడ్డి, బొమ్మ రాములు, బొమ్మ తిరుమల్, పందుల నగేష్, కొండ గణేష్, డబ్బికరు ఈశ్వర్, మెరుగు సాయి,బిట్టు రాము, పెంబళ్ల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

### రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్



నల్లగొండ ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి): అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. గత రాత్రి కురిసిన అకాల వర్షం దృష్ట్యా శనివారం ఆయన ఆర్జల బావి, ఎస్ఎల్బీసీ, కొత్తపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిస్థితులను పరిశీలించారు. అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని వెనువెంటనే కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన మాలిక సదుపాయాలు కల్పించాలని, వర్షానికి ధాన్యం తడవకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, సారసరఫరాల జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సహకార అధికారి కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# లక్ష రూపాయల బంగారం వెండి చోరీ




నడిగూడెం ,ఏప్రిల్ 13, ప్రజా జ్యోతి: నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి చెందిన మోతే సైదులు, వలసబోయిన విషయం తెలుసుకున్న, చోరులు శుక్రవారం తిరిగి ఇంటికి చేరుకోగా, ఇంట్లో ఉన్న వస్తువులు చిందర వందరుగా పడేసి, బియ్యాన్ని పారబోసి, బీరువా పగలగొట్టి, బీరువాలో ఉన్న తులం నల్లపూసల గొలుసు, అర తులం దిద్దులు, 10 తులాల వెండి, చోరీ కి గురైనట్లు బాధితుడు సైదులు శనివారం రోజున నడిగూడెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.....

## టిప్పర్ ఢీ కొట్టి బాలుడు మృతి

మఠంపల్లి ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి: మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామ శివారులో మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది ఇందులో ఒకరు మృతి, చింత్రియాల గ్రామానికి చెందిన చెడపంగు కృష్ణయ్య అతని కొడుకు పవన్ కుమార్ (09 సంవత్సరాలు) ను మోటార్ సైకిల్ పై ఎక్కించుకుని మఠంపల్లి నుండి చింత్రియాల గ్రామానికి వెళ్ళుచుండగా ఎదురుగా వస్తున్న టిప్పర్ డ్రైవర్ మేఘావత్ పండు తండ్రి శ్రీను, నివాసం బంజర గ్రామం ఎరుపాలెం మండలం, ఖమ్మం జిల్లా అను వ్యక్తి అతివేగంగా అజాగ్రత్తగా నడిపి మోటార్ సైకిల్ కు ఎదురుగా ఢీ కొట్టడం వలన మోటార్ సైకిల్ పై వెళుతున్న తండ్రి కొడుకులు క్రింద పడిపోగా పవన్ కుమార్ పై నుండి టిప్పర్ వెళ్ళగా నడుములకు, తలకు బలమైన గాయాలు అయి అక్కడికక్కడే చనిపోయినాడు. కృష్ణయ్యకు స్వల్ప గాయాలు అయినవి టిప్పర్ నెంబర్ ఏపీ 39 టిఆర్ 7460 ఇట్టి సంఘటన పై మఠంపల్లి ఎస్సై రామాంజనేయులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## నేటి విద్యార్థిలోకానికి ఆదర్శం జార్జిరెడ్డి

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి): ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సాధారణ విద్యార్థిగా వచ్చి, అక్కడ జరుగుతున్న దౌర్జన్యాలకు ఎదురునిలిచి విద్యార్థులందరికీ అండగా నిలిచిన జార్జిరెడ్డి నేటి విద్యార్థిలోకానికి ఆదర్శం అని ప్రగతిశీల యువజన సంఘం పి.వై.ఎల్.పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల




శివ అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో జార్జిరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమంలో ప్రగతిశీల ఆలోచనలతో, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం గళం ఎత్తి, వారితో మమేకమై ఉస్మానియా విశ్వవిద్యాలయ కేంద్రంగా విద్యా రంగ సమస్యలపై, విద్యార్థి హక్కులకై, విద్యార్థులపై చేస్తున్న మూకదాడులపై తిరుగుబాటు చేసిన విద్యార్థి నాయకుడు కామ్రేడ్ జార్జిరెడ్డి అని, జార్జిరెడ్డి ఏ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడారు అన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు. పోచంపల్లి పట్టణ నాయకులు సూరిబాబు ,సురేష్, నవీన్, హరిప్రసాద్, మోజేశ్, కళ్యాణ్, చందు, రాము, సురేష్, జైపాల్, అరవింద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల దృశ్య కేంద్ర బలగాల కవాతు

మునగాల ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి): రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్టిలో ఉంచుకొని మునగాల మండల కేంద్రంతో పాటు అత్యంత సమస్యాత్మక గ్రామాలైన ఆకుపాముల, తాడువాయి గ్రామాలలో మునగాల మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి రామకృష్ణారెడ్డి ,మునగాల మండల ఎస్సై వి.అంజిరెడ్డి ల ఆధ్వర్యంలో సెంట్రల్ ఫోర్స్ సిబ్బందితో (ఫ్లాగ్ మార్చ్) కవాతు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ,ఎస్ఐ లతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఉచిత మెగా కాటరాక్ట్ (కంటిశుక్లం) శస్త్ర చికిత్స వైద్య శిబిరం

**తొమ్మిది రోజులు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఈనెల 960 మందికి శంకర నేత్రాలయ వైద్యనిపుణులచే కంటి పరీక్షలు**

**కంటి చూపు పై అశ్రద్ధ వహించవద్దని, కంటిచూపు సక్రమంగా ఉన్నప్పుడే ఒకరిపై ఆధారపడిన జీవించే ఆస్కారం ఉంటుంది**

**అమెరికన్ తెలుగు అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఏసిరెడ్డి కరుణాకర్ రెడ్డి**

**ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి**



నల్లగొండ ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో శంకర నేత్రాలయ కంటి వైద్యశాల చెన్నై, అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆట) సౌజన్యంతో ఆగ్రామానికి చెందిన ఏసిరెడ్డి శ్రీరాంరెడ్డి, ఏసిరెడ్డి కృపాకర్ రెడ్డిల జ్ఞాపకార్థం అమెరికన్ తెలుగు అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఏసిరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా కాటరాక్ట్ (కంటిశుక్లం) శస్త్ర చికిత్స వైద్య శిబిరం శనివారం ముగిసింది. తొమ్మిది రోజులు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఈనెల 960 మందికి శంకర నేత్రాలయ వైద్యనిపుణులచే కంటి పరీక్షలు నిర్వహించగా 86 మందికి కాటరాక్ట్ (కంటిశుక్లం) ఉన్నట్లు గుర్తించి వైద్యులు ఉచితంగా శస్త్ర చికిత్సలు చేశారు. అనంతరం వారికి మెడికల్ కిట్లను వారు పంపిణీ చేసి మాట్లాడారు కంటి చూపు పై అశ్రద్ధ వహించవద్దని, కంటిచూపు సక్రమంగా ఉన్నప్పుడే ఒకరిపై ఆధారపడిన జీవించే



ఆస్కారం ఉంటుందని, లేదంటే జీవితం అంధకారంలో ఉండిపోతుందని ఇలాంటి సమస్యలతో మండల ప్రజలు ఎవరు కూడా ఇబ్బందులు పడొద్దు అని నిరుపేదలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించమన్నారు. మనిషి దేహంలో కళ్ళే అత్యంత ప్రధానమైనవని, అందుకే సర్వేంద్రియానం నయనం ప్రధానమని పెద్దలు అన్నారని పేర్కొన్నారు. కంటి సమస్యలు వస్తే ఆసుపత్రికి వెళ్లేందుకు నిర్లక్ష్యం చేస్తుంటారనే ఉద్దేశ్యంతో గ్రామ ప్రజలతో పాటు వివిధ గ్రామాల పేదలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి శస్త్ర చికిత్సలు నిర్వహించామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచి ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, గ్రామస్తులు బొడిగె సైదులు, కుంభం భాషయ్య, పానుగుల్ల వెంకటేశం, జవాజి శేఖర్, బత్తుల వెంకటేశం, వైద్యులు శంకర్, అభిషిక్త, శ్వేత, ప్రోగ్రాం కోఆర్డినేటర్ బైరం రాజు ఆప్తమాలజిస్ట్ తమిళ్, గోపీనాథ్, మురళి, భరత్, సిబ్బంది మోసస్, రంజిత్ కుమార్, శివ, ప్రశాంత్, బాలు ప్రసాద్, ఉదయ్ కిరణ్, వెంకటేషన్, మురుగన్, సత్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ సంకల్ప సమ్మేళనం విజయవంతం చేయాలి

**నల్లగొండ పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి**

హుజూర్ నగర్ ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి): విజయ సంకల్ప సమ్మేళనం విజయవంతం చేయాలనీ నల్లగొండ పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి కోరారు. శనివారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో మండల అధ్యక్షుల సమావేశంలో నల్లగొండ పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా హుజూర్ నగర్ పట్టణంలో 15వ తేదీన జరిగే బీజేపీ పార్టీ విజయ సంకల్ప సమ్మేళంకు పార్టీ కార్యకర్తల అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ బాల వెంకటేశ్వర్లు ,



ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు, అసెంబ్లీ ప్రభారీ ఇవి రమేష్ ,అసెంబ్లీ కన్వీనర్ అంబళ్ళ నరేష్ గౌడ్, కో కన్వీనర్ గుండెబోయిన వీరబాబు, పట్టణ అధ్యక్షులు ఇంటి రవి,జిల్లా అధికార ప్రతినిధి పత్తిపాటి విజయ్, మండల అధ్యక్షులు,నియోజకవర్గ మరియు మండల కో-అర్డ నేటర్ లు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు పూడిక పనులు, నర్సరీలను పరిశీలించిన ఎంపిడిఓ శర్మ

మిర్యాలగూడ, ఏప్రిల్ 13, ( ప్రజా జ్యోతి ):మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామములోని చెరువు పూడికతీత పనులను శనివారం ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ తనిఖీ చేశారు. ఎండ తీవ్రత, ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున పని జరుగుతున్న ప్రదేశంలో కూలీలకు నీడ కొరకు షెడ్, త్రాగునీరు, మెడికల్ కిట్ ఏర్పాటు చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరికి ప్రతిరోజు 300 రూపాయలు వేతనం పడేవిధంగా కొలతల ప్రకారం పనిచేయాలని కోరారు. ఉదయం తొందరగా వచ్చి పని చేయాలని కూలీలను కోరారు. ఆయన వెంట మండల పంచాయతి అధికారి పద్మ, టెక్నికల్ అసిస్టెంట్ రేణుక, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీలత ఉన్నారు నీటి సమస్య లేకుండా వ్యవసాయ బోరుబావి నుండి నీటిని పైపులైను ద్వారా ఇంటింటికి నల్లాల ద్వారా నీటిని అందిస్తున్న తీరుని ఎంపీడీఓ, ఎంపీఓ పంచాయతీ కార్యదర్శి పరిశీలించారు. అదేవిధంగా హరితహారం నర్సరీని పరిశీలించి ఎండి పోయిన మొక్కల కవర్ల




స్థానంలో విత్తనాలు వేసి మొక్కలు పెంచాలన్నారు. ఆయన వెంట మండల పంచాయతి అధికారి పద్మ, టెక్నికల్ అసిస్టెంట్ రేణుక, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీలత ఉన్నారు